
అల్ఫోర్స్‌లో ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులతో నరేందర్ రెడ్డి


భగవతి పాఠశాలలో విద్యార్థులతో చైర్మన్ రమణా రావు

# ఘనంగా బాలల దినోత్సవం

- విద్యాలయాల్లో నెహ్రూకు నివాళి
- ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలు బోధించిన విద్యార్థులు


పారమిత పాఠశాలలో వేడుకలను ప్రారంభిస్తున్న చైర్మన్ ప్రసాదరావు

కమాన్‌చౌరస్తా, నవంబర్ 14: జిల్లా కేంద్రంలోని పలు పాఠశాలల్లో మంగళవారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అల్ఫోర్స్ పాఠశాలలో విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి, గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత వీ నరేందర్ రెడ్డి హాజరయ్యారు. నెహ్రూ చిత్రపటానికి పూల మాల వేసి వేడుకలను ప్రారంభించి మాట్లాడారు. చిన్నారులు దైవంతో సమానమని, వారిని సరైన మార్గంలో నడిపించడం మనపై ఉన్న బాధ్యత అన్నారు. అలాగే, పారమిత, ఎక్స్‌ప్లోరికా పాఠశాలల్లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రత్యేక దుస్తుల్లో హాజరై సందడి చేశారు. వేడుకలను పారమిత విద్యాసంస్థల చైర్మన్ ప్రసాద్ రావు ప్రారంభించారు. ఇక్కడ విద్యాసంస్థల డైరెక్టర్లు, ప్రిన్సిపాళ్లు తదితరులు పాల్గొన్నారు. భగవతి పాఠశాలలో విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి, తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఇక్కడ విద్యాసంస్థల చైర్మన్ డీ రమణా రావు, కరస్పాండెంట్ విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. సిద్ధార్థ పాఠశాలలో విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అలాగే, విద్యార్థులతో కలిసి ప్రభుత్వ దవాఖానలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇక్కడ విద్యాసంస్థల అకాడమిక్ డైరెక్టర్ దాసరి శ్రీపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. రిషి ప్లే స్కూల్‌లో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. బ్లూబెల్స్ పాఠశాలలో విద్యార్థులకు స్వయం పాలన దినోత్సవం, ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు నిర్వహించారు. విద్యార్థులను విద్యాసంస్థల ప్రిన్సిపాల్ జంగ సునీత-మనోహర్ రెడ్డి అభినందించారు. సప్తగిరి పాఠశాలలో విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి, ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందజేశారు. కోరా జాన్సన్ పాఠశాలలో చిన్నారుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.


***వాణీనికేతన్ పాఠశాలలో..***

కొత్తపల్లి, నవంబర్ 14: ముకరంపురలోని వాణీనికేతన్ పాఠశాలలో నర్సరీ నుంచి 5వ తరగతి విద్యార్థులు ఫ్యాన్సీ డ్రెస్సులతో సందడి చేశారు. పాఠశాల డైరెక్టర్ రేణుక మాట్లాడుతూ, నేటి బాలలే రేపటి పౌరులని, పిల్లలు బాగా చదువుకొని దేశానికి సేవ చేయాలన్నారు. ఈ క్రమంలో విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విశ్రాంత ప్రధానోపాధ్యాయులు హన్మంతరావు, నీలకంఠం, ప్రధానోపాధ్యాయులు కమలాకర్‌రెడ్డి, కిడ్స్ కేర్ ఇన్‌చార్జి సందీప్‌జేసన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కలెక్టరేట్, నవంబర్ 14: నగరంలోని కోతిరాంపూర్, పోచమ్మవాడ, గణేశ్‌నగర్, కట్టరాంపూర్, లక్ష్మీనగర్, టవర్‌సర్కిల్, హౌసింగ్‌బోర్డు కాలనీలో గల అంగన్‌వాడీ కేంద్రాల్లో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని నెహ్రూ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. నెహ్రూ చిత్రపటానికి చిన్నారులు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు స్వరూప, రాణి, లక్ష్మి, తార, హెల్పర్లు, చిన్నారుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.


నెహ్రూ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న చిన్నారులు

విద్యానగర్, నవంబర్ 14: కరీంనగర్ ప్రభుత్వ దవాఖానలోని ఏఆర్‌టీ సెంటర్‌లో అనాథ పిల్లలకు బాలల దినోత్సవం సందర్భంగా కరీంనగర్ ఆశజ్యోతి పాజిటివ్ పీపుల్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం సూపరింటెండెంట్ డాక్టర్ కృష్ణ ప్రసాద్ చేతుల మీదుగా పౌష్టికాహారం, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. సొసైటీ చేస్తున్న సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నారాయణ, సొసైటీ అధ్యక్షురాలు మమత, ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ రామకృష్ణ, ఏఆర్‌టీ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.


వాణీనికేతన్ పాఠశాలలో వివిధ వేషధారణలో చిన్నారులు


ప్రభుత్వ దవాఖాన ఆవరణలో అన్నదానం చేస్తున్న సిద్ధార్థ పాఠశాల విద్యార్థులు

## ఆర్టీసీ సిబ్బందికి వైద్య పరీక్షలు

తెలంగాణచౌక్, నవంబర్ 14: ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని పురస్కరించుకొని అసోసియేషన్ ఆఫ్ ఫిజీషయన్స్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో వైద్యులు డాక్టర్ విజయమోహన్‌రెడ్డి, డాక్టర్ రఘురామన్, డాక్టర్ ఆర్ వెంకటశ్వర్లు, డాక్టర్ చైతన్యరెడ్డి మంగళవారం డిపో-2 సిబ్బందితోపాటు ప్రయాణికులకు ఉచితంగా షుగర్, బీపీ పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఆర్‌ఎం భూపతిరెడ్డి, సత్యనారాయణ, డిపో మేనేజర్లు మల్లయ్య, మల్లేశం, సిబ్బంది పాల్గొన్నారు.

## మధుమేహంపై అవగాహన ర్యాలీ


జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న అపోలో దవాఖాన ఏవో డాక్టర్ నాగ సతీశ్

విద్యానగర్, నవంబర్ 14: ప్రపంచ మధుమేహ దినం సందర్భంగా నగరంలోని అపోలో దవాఖాన ఆధ్వర్యంలో అవగాహన సదస్సు, ర్యాలీలు నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ స్టేడియంలో కరీంనగర్ రన్నర్స్ అండ్ సైక్లిస్ట్ భాగస్వామ్యంతో అవగాహన సదస్సు, ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులు చంద్రశేఖర్, తిరునాధర్ హాజరై మాట్లాడారు. మధుమేహం వంశ పార్యంపరంగా వస్తుందన్నారు. వ్యాధి నిర్ధారణ అయితే జీవితాంతం మందులు వాడాల్సిందేనన్నారు. ఈ వ్యాధిని నిర్లక్ష్యం చేస్తే ప్రాణాంతకంగా మారుతుందన్నారు. శిబిరంలో 300 మందికిపైగా పరీక్షలు చేశారు. అలాగే, మెడికవర్ దవాఖాన ఆవరణలో అవగాహన సదస్సులు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఫిజీషియన్ నాగరాజు హాజరై మాట్లాడుతూ, మధుమేహం అదుపులో ఉండాలంటే వ్యాయామం తప్పనిసరిగా చేయాలన్నారు. మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్, కరుణాకర్, ఫిజీషియన్లు అజయ్ ఖండల్, రాజ్‌కుమార్, ఏవో డాక్టర్ ఎన్ నాగసతీశ్ పాల్గొన్నారు.

విద్యానగర్, నవంబర్ 14: మధుమేహాన్ని అదుపులో ఉంచుకోవాలని ప్రముఖ పిజిషీయన్ డాక్టర్ రఘురామన్ సూచించారు. ప్రపంచ మధుమేహ దినం పురస్కరించుకొని మంగళవారం నగరంలోని దవాఖానలో ఉచిత వైద్య శిబిరంతోపాటు అవగాహన సదస్సు నిర్వహించారు. శిబిరంలో 30 మందికి వివిధ పరీక్షలు చేశారు. డయాబెటిక్ వ్యాధిగ్రస్తులు తీసుకోవాల్సిన ఆహారం గురించి వివరించారు.

## బీఆర్‌ఎస్‌లోకి కాంగ్రెస్ సీనియర్ నేత


కనకయ్యకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి


కమాన్‌చౌరస్తా, నవంబర్ 14: నగరంలోని 8వ డివిజన్ (అల్గునూర్)కు చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత చిందం కనకయ్య మంగళవారం కార్పొరేటర్ సల్ల శారద-రవీందర్, డివిజన్ అధ్యక్షుడు జాప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి ఆయనకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి అధ్యక్షుడు కంది రామచంద్రారెడ్డి, నాయకులు సల్ల మహేందర్, జాప రాఘవరెడ్డి, పడాల రమేశ్, పరశురాములు, చిందం మల్లేశం, జాప లక్ష్మారెడ్డి, ఎర్రం అనంతరెడ్డి, చిందం సంపత్, యాస్వాడ శ్రీకాంత్, లంక రవి, దీపక్, దిలీప్, తాటికొండ రవి, ప్రశాంత్, జిల్లాల ఉదయ్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.


18వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ మాధవీకృష్ణాగౌడ్


దుర్శేడ్‌లో ఓటు అభ్యర్థిస్తున్న ఉపసర్పంచ్ సుంకిశాల సంపత్‌రావు, బీఆర్‌ఎస్ నాయకులు

## మంత్రి గంగులకు మద్దతుగా ప్రచారం

కరీంనగర్ రూరల్, నవంబర్ 14: కరీంనగర్ రూరల్ మండలం ఎలబోతారం, నగునూర్, జూబ్లీనగర్, చెర్లభూత్కూర్, చేగుర్తి గ్రామాల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్‌కు మద్దతుగా పార్టీ నాయకులు ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి, ఓటు అభ్యర్థించారు. ఎంపీపీ తిప్పర్తి లక్ష్మయ్య, చెర్లభూత్కూర్ ఎంపీటీసీ బుర్ర తిరుపతి గౌడ్, నాయకులు చల్ల లింగారెడ్డి, వొల్లాల సుదర్శన్‌రెడ్డి, గౌతం రెడ్డి, సంజీవరెడ్డి, బుచ్చల కొమురయ్య, లక్ష్మారెడ్డి, నేరెళ్ల శ్రీనివాస్, శ్రీరామోజు తిరుపతి, సుంకిశాల సంపత్‌రావు, తోట తిరుపతి, బోగొండ ఐలయ్య, కూర శ్యాంసుందర్‌రెడ్డి, ఆకుల కిరణ్, అజయ్, పూదరి మహేశ్, గాజుల హరికృష్ణ, పొలగాని గట్టయ్య, కరుణాకర్, విష్ణు, శ్రీనివాస్, సాయికృష్ణ, పుట్ట రాజు, మహేశ్, బోగ రాజకుమార్, తాడిచెర్ల రాజు, నేరెళ్ల మహేశ్, చామనపల్లి అరుణ, రాజయ్య, గాండ్ల కొమురయ్య, ఆంజయ్య, సంపత్, రుద్ర రాము, మునిరెడ్డి, వెంకటేశ్వర్లు, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.


ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ ఏదుల్ల రాజశేఖర్, నాయకులు

విద్యానగర్, నవంబర్ 14: నగరంలోని 18, 19వ డివిజన్లలో బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్‌కు మద్దతుగా కార్పొరేటర్లు ఏదుల్ల రాజశేఖర్, సుధగోని మాధవీకృష్ణా గౌడ్ మంగళవారం ఇంటింటా ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓటు అభ్యర్థించారు. వారి వెంట బీఆర్‌ఎస్ నాయకులు ఉన్నారు.